కథ

# కలిసుందాం... రా...!

బెజ్జారపు రవీందర్

రసం ఇడ్లీ లాగిస్తూ టీ.వి. చూస్తున్న సుబ్బారావుకు బాధ తన్నుకు వచ్చేసింది. దెబ్బతిన్న పొట్టిశ్రీరాములు విగ్రహం సూటిగా అతన్నే ప్రశ్నించినట్లనిపించింది. వెంటనే సెల్‌ఫోన్ తీసి హైద్రాబాద్‌లో ఉంటున్న తన మిత్రుడు యాదగిరికి ఫోన్ చేశాడు.

అటువైపు ఫోన్ ఎత్తగానే-

"ఏరా! మీ గోల ఏదో మీరు ఏడవక... మధ్యలో పొట్టిశ్రీరాములు ఏమన్నాడురా?" అడిగాడు అవేశంగా.

ఏ కుశల ప్రశ్నలు, వ్యంగ్యాలు లేకుండా ఉన్న అతడి ప్రశ్న యాదగిరి మనసుని తాకింది.

నిజానికి పొట్టిశ్రీరాములు నిరాహార దీక్షకు తెలంగాణకు సంబంధం లేదనీ, అతను సుబ్బారావు ప్రాంతాన్ని మాత్రమే మద్రాసు నుండి విడదీయడానికి ప్రయత్నించిన ప్రత్యేక రాష్ట్రవాది అని వివరిస్తూ, ఇవన్నీ ప్రతీకాత్మక చర్యలు- పొట్టిశ్రీరాములు విగ్రహాల జోలికి వెళ్ళకుండా ఉండాల్సిందనీ, అయినా ఎక్కడో ఒకటీ అరా సంఘటనలు జరిగాయని చెప్పుకొచ్చాడు యాదగిరి.

"ఇక్కడి గొడవల గురించి మీ వాళ్ళు ఏమనుకుంటున్నారు?" అడిగాడు యాదగిరి ఆసక్తిగా.

"ఆ... లైట్‌గా తీస్కుంటున్నాం" అన్నాడు. కొంత విరామం తరువాత

"హైద్రాబాద్‌లో ఉంటున్న మా అక్కయ్యవాళ్ళకి ప్రాబ్లం ఏమీ ఉండదుగా?" ఆందోళనగా అడిగాడు సుబ్బారావు.

"మీ ఒక అక్క ఇక్కడ ఉంటే, ఇంకొకరు చెన్నైలో, మరొకరు బెంగుళూరులో ఉండటం లేదూ. వాళ్ళలాగే వీళ్ళూనూ. బేఫికర్‌గా ఉండు" అంటూనే పాట అందుకున్నాడు యాదగిరి.

"ఒరే సుబ్బూ... నువు రావచ్చు- పోవచ్చు- రొయ్యలమ్ముకోవచ్చు- హైద్రాబాదీ బిర్యానీ తినొచ్చు..."

***

రెండు మూడు రోజులు గడిచాయో, లేదో సుబ్బారావులో ఆవేశాన్ని, బి.పి.ని పెంచే సంఘటనలు చకచక జరిగాయి. హైద్రాబాద్‌లోనూ, ఆంధ్రాలోనూ వందల కోట్ల ఆస్తులుండీ, రోజుకు పదిసార్లు పంచభక్ష్య పరమాన్నాలు తినగలిగే తాహతు ఉండీ కూడా నిరాహారదీక్ష చేస్తున్న రాజగోపాల్‌ను చూసి సుబ్బారావు గుండె తరుక్కుపోయింది. రక్తం సలసల మరిగింది. సెల్లు తీసి యాదగిరికి ఫోన్ చేశాడు.

"జై సమైక్యాంధ్ర" అరిచాడు సుబ్బారావు.

"జై జై తెలంగాణా" అరిచాడు యాదగిరి.

"మనం కలిసుందాం. కలవకుండా ఉన్నావో చంపేస్తా!" అంటూ బెదిరించాడు సుబ్బారావు.

"ఇలా చంపుకుతింటున్నారనే విడిపోదాం అంటున్నాం" అన్నాడు యాదగిరి.


"మీరు సర్వనాశనమైపోతార్రా" అంటూ శాపనార్థాలు పెట్టాడు సుబ్బారావు.

"ఇదెక్కడి లొల్లిరా బాబు! కలిసి ఉండడం వల్ల నీకు లాభం ఉంటే కన్విన్స్ చేయాలి. మమ్మల్ని బతిమిలాడుకోవాలి. లేదా నష్టం ఉంటే మీరే జై ఆంధ్రా అనాలి. అటూ కాకుండా ఇటూ కాకుండా కలిసి ఉండకపోతే కొరుకుతాం నరుకుతాం అంటారేందిరా" విసుక్కున్నాడు యాదగిరి.

ఇక ఇలా లాభం లేదనుకొని సుబ్బారావు మెలోడి పాట అందుకున్నాడు.

"కలిసి ఉంటే కలదు సుఖం..." అంటూ.

"ఈ పాటే మీ నాన్న పాడితే వినకుండా వాటాలు వేయమని, విడి కాపురం కోసం గొడవలు పడ్డానని నువ్వే నాకు చెప్పినవ్. ఉమ్మడిగా ఉండి అనుమానాలతో, కోపాలతో ఊరకుక్కల్లా పోట్లాడేకంటే విడిపోయి ఆప్యాయతలతో ఉండడం





***టీ.వీ. ఆన్ చేశాకగానీ అతనికి ఉల్లాసం, ఉత్సాహం కలుగలేదు. కలిసి ఉండడం అనే కాన్సెప్ట్ ఎంత ఉదాత్తమైనది! ఎంత మానవీయమైనది! లేకపోతే ఇంతమంది ఎందుకు రోడ్ల మీదకు వస్తారు? డబ్బులు గుమ్మరించి, చచ్చీ చెడి ఎన్నికల్లో గెలిచినవాళ్ళు ఎందుకు రాజీనామాలు చేస్తారు?***

మంచిదని ఎంత గొప్పగా మీ నాన్నని, అన్నని కన్విన్స్ చేశావో మరిచిపోయావా? మొన్నటిమొన్న మీ చిన్నన్న కూతురు విడాకుల కేసు... సరిపడని మొగుడితో వేగలేను మొర్రో అంటే నువ్వే కదా సపోర్ట్ చేసింది. సుబ్బన్నా కాస్త ఆలోచించు!" అన్నాడు యాదగిరి ప్రశాంతంగా.

తననే తప్పు పట్టేసరికి సుబ్బారావు కోపం పట్టలేకపోయాడు. అయినా ఈ యాదగిరిని చర్చల్లో గెలవడం కష్టం. 'ఎందుకురా ప్రత్యేక రాష్ట్రం' అని అడిగితే 'ఏ కారణాల వల్ల ఇండియా స్వాతంత్ర్యం కోరిందో, ఏ కారణాల వల్ల మద్రాసు నుండి విడిపోవాలని ఉద్యమించారో- అనే కారణాలు. కొత్తవేం లేవు' అంటాడు యాదగిరి. 'మేం మీకు కల్చర్ నేర్పించామంటే మాత్రం పళ్ళు రాలగొడతాను' అన్నాడు అని 'బ్రిటిష్‌వాళ్ళు ఇండియన్స్‌తో ఇదే మాటన్నారు. ఇంకా రైల్వేలు, తంతి తపాల, ఇంగ్లీష్ చదువులతో ఉద్ధరించామన్నారు. మద్రాసీలు మీకు లుంగీ కట్టించడంతో సహా అన్నీ నేర్పామన్నారు. అయినా ఉద్యమాలు జరిగాయి. ఎదుటివాళ్ళ సంస్కృతిని గౌరవించడమే గొప్ప సంస్కృతి లక్షణం' అంటూ నోరు మూయిస్తాడు.

అందుకే వాడి జ్ఞానచక్షువులు విచ్చుకొనేలా, సమైక్యాంధ్ర ఉద్యమకారులకు కరదీపికలా ఉండేలా సమాచారం సేకరించి ప్రచురించాలి అనుకున్నాడు. గొప్ప ఉద్రేకం, ఉత్సాహం రేకెత్తించే ప్రసంగం తయారుచేయాలనుకున్నాడు. పత్రికలు, గణాంక పట్టికలు, చరిత్ర పుస్తకాలు, తెలంగాణపై వచ్చిన వ్యాసాలు ముందేసుకు కూర్చున్నాడు సుబ్బారావు.

కాగితం తీసుకొని మధ్యలోకి నిలువుగా గీత గీసి ఆంధ్రా, తెలంగాణ అంటూ రాశాడు. పోలీస్ కాల్పులు, గుండెపోట్లు, ఆత్మహత్యలు అంటూ సబ్‌టైటిల్స్ పెట్టాడు. పత్రికలన్నీ తిరగేసి చూశాడు. 1969 నుండి లెక్కలు వేశాడు. 'చచ్చాంరా దేముడా' అనుకున్నాడు. ఈ టాపిక్ పనికొచ్చేలా లేదని వదిలేశాడు.

తాను గతంలో హైదరాబాద్‌లో చదువుకొని ఉండడంవల్లా, తన బావగారు రియల్‌ఎస్టేట్ బిజినెస్ హైదరాబాద్‌లో చేస్తూ ఉన్నందువల్లా, తన అక్కగారు ప్రతిరోజు ఇరుగు పొరుగు తెలంగాణ అమ్మలక్కలతో కబుర్లు చెప్పుతూ, వాళ్ళ వంటా, భాష, కట్టుబొట్టూ అలవాట్లను సృజనాత్మకరీతిలో వెటకారం చేస్తూ ఉన్నందువల్లా... ఇంకా తమలాంటి వేల ఆంధ్ర కుటుంబాల కృషి ఫలితంగా హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని సుబ్బారావుకు గుర్తొచ్చింది.

అందుకే "ఉద్ధరించడాలు" అనే శీర్షిక పెట్టి వ్యవసాయం, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, రెవిన్యూ, బడ్జెట్ వంటి ఉపశీర్షికలు పెట్టి సమాచారం అంతా సర్దేశాడు. రెండు రోజులు రాత్రింబవళ్ళు కష్టపడ్డాడు. తీరాచూస్తే తామే ఉద్ధరించబడినట్లు తెలిసేసరికి నీరసపడ్డాడు.

చరిత్ర పుస్తకాలన్నీ తిరగేసి పోరాటాలు, యోధులు, నాయకుల జాబితా తయారు చేశాడు. సాహితీ పుస్తకాలు తిరగేసి కవులు, కళాకారుల జాబితా రాశాడు. మధ్యయుగం నుండి మొదలుకొని ఆధునిక యుగం వరకు చరిత్రను ఔపోశన పట్టాడు. వాస్కోడిగామలాగా, కొలంబస్‌లాగా హైదరాబాద్ తాము కనుక్కొన్న ప్రాంతం కాదనీ, వందల సంవత్సరాలుగా రాజధానిగా సంపన్నవంతంగా ఉందని తెలుసుకొని ఆశ్చర్యపడ్డాడు. చాకలి అయిలమ్మ, కమల, స్వరాజ్యం...ల పేర్లు మొదటిసారి తెలిసికొని కలవరపడ్డాడు. బిట్ క్వశ్చన్స్ కోసం కాకుండా రాంజీ గోండు కొమురం భీము, మగ్దూం రుద్రమ, సమ్మక్క సారలమ్మలను సాకల్యకంగా చదివి కిందా మీదా అయ్యాడు. వందల సంవత్సరాలుగా తమ మధ్య భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక విభజనరేఖ ఉందని తెలిసి అయోమయంలో పడ్డాడు సుబ్బారావు.

మద్రాసీలు తమ కడుపు కొట్టినట్లే, తాము సింగరేణితో సహా ప్రతి పరిశ్రమలో, సంస్థల్లో ప్రవర్తించామన్న సత్యం అతనికి మింగుడు పడలేదు.

స్వతహాగా మంచివాడైన సుబ్బారావుకు, మొదటిసారిగా తామే కొంత ఎక్కువ ప్రయోజనం పొందామేమోనని అనుమానం కలిగింది. ఒకటి రెండు రోజులు తర్జన భర్జన పడ్డాడు. పోల్చడం పక్కన

పెట్టేశాడు. జీవితం చప్పగా మారిపోయినట్లనిపించింది.

టీ.వీ. ఆన్ చేశాకగానీ అతనికి ఉల్లాసం, ఉత్సాహం కలుగలేదు. కలిసి ఉండడం అనే కాన్సెప్ట్ ఎంత ఉదాత్తమైనది! ఎంత మానవీయమైనది! లేకపోతే ఇంత మంది ఎందుకు రోడ్ల మీదకు వస్తారు? డబ్బులు గుమ్మరించి, చచ్చీ చెడి ఎన్నికల్లో గెలిచినవాళ్ళు ఎందుకు రాజీనామాలు చేస్తారు? ఎప్పుడూ ధుమధుమలాడుతూ ఉండేవారు వైరివర్గం మీద ఎందుకు ముద్దులు గుమ్మరిస్తున్నారు? కలిసి ఉంటే కలదు ఎవరికి సుఖమో ఎవరైనా వివరిస్తే బాగుంటుంది అని ఒక్క క్షణం అనిపించినా- ఆ ఆలోచనని మనసులోంచి తీసేశాడు.

చెస్ పోటీలకు తప్ప ఇంకెటూ వెళ్ళని కోనేరు హంపి సైతం సమైక్య అంటూ ఉంటే తనకా ఇంకా శషభిషలు? ఏ విశ్లేషణలు అవసరం లేదు. మనకు కావలసింది సమైక్యాంధ్ర మాత్రమే. మూడున్నర కోట్ల మందికి ఎంతకీ అర్థంకాని విషయమేదో సమైక్యాంధ్రలో ఉండి ఉంటుంది! "జై సమైక్యాంధ్ర" అంటూ అరిచాడు సుబ్బారావు.

***

జాగ్రత్తగా ఆలోచించాడు సుబ్బారావు. తాము తమకున్న వనరుల నిష్పత్తిలో చూస్తే అన్నింట్లో అగ్రస్థానంలో ఉన్నాం. ఒక్క ఆత్మహత్యలు, విగ్రహాల విధ్వంసం, షాపుల ధ్వంసం తప్ప!

ఆత్మహత్యలు నిష్ప్రయోజనమైన పని. కుటుంబాలు దిక్కులేనివి అవుతాయి. ఇక మిగిలింది విగ్రహాల విధ్వంసం, షాపుల ధ్వంసం.

"హమ్మయ్య! యాదగిరి దిమ్మదిరిగి మైండ్ బ్లాంక్ అయ్యే కార్యక్రమం మొదలుపెట్టాలి" అనుకున్నాడు సుబ్బారావు.

పొద్దున్నే మల్లన్న సినిమాలోలాగా బరువైన, స్టైలిష్‌గా ఉన్న సుత్తె పట్టుకున్నాడు సుబ్బారావు. పొట్టిశ్రీరాములుకు జరిగిన అన్యాయాన్ని గుర్తుతెచ్చుకొని ఆవేశాన్ని పెంచుకున్నాడు. 'దెబ్బకు దెబ్బ, విగ్రహానికి విగ్రహం' మనసులో కసిగా అనుకున్నాడు.

విగ్రహాల వ్యవహారం లాభం లేదనుకున్నాడు. సుత్తెబరువుతో తనకు భుజాల నొప్పి తప్ప, యాదగిరి బుద్ధి వచ్చే అవకాశం లేదనిపించింది సుబ్బారావుకు. ఎక్కడో ఒకటీ, అరా విగ్రహాల జాడ అనుమానాస్పదంగా తెలియవచ్చింది కానీ మిన్నకుండిపోయాడు.

రెండు చేతుల్లో సుత్తెను పట్టుకుని నడుస్తున్నాడు సుబ్బారావు. ఊరంతా తిరిగాడు. మధ్య మధ్యలో తాను రాసుకున్న జాబితాలను చదువుకున్నాడు. ఎంత తిరిగినా తెలంగాణ ప్రాంతానికి చెందినవారి ఒక్క విగ్రహం కనపడలేదు! సుత్తెబరువుకు అలిసిపోయాడు. కసిగా పొరుగూరు వెళ్ళి కలియతిరిగాడు. తెలంగాణావారి విగ్రహాల జాడలేదు. తెలిసినవాళ్ళను అడిగాడు.

చీకటి పడుతోంది. తన లక్ష్యం నెరవేరేలా లేదు.

'తెలంగాణాలో మహాపురుషులే లేరా?' అంటూ ఆలోచనల్లో పడ్డాడు. జేబులోని జాబితా నవ్వినట్లనిపించింది. నీరసంగా ఇంటిముఖం పట్టాడు.

విగ్రహాల వ్యవహారం లాభం లేదనుకున్నాడు. సుత్తెబరువుతో తనకు భుజాల నొప్పి తప్ప, యాదగిరి బుద్ధి వచ్చే అవకాశం లేదనిపించింది సుబ్బారావుకు. ఎక్కడో ఒకటీ, అరా విగ్రహాల జాడ అనుమానాస్పదంగా తెలియవచ్చింది కానీ మిన్నకుండిపోయాడు. 'హైద్రాబాద్‌లో ఉన్న విగ్రహాలను కూల్చడం మొదలుపెడితే సిటీ మరింత విశాలమవుతుందని' యాదగిరి అంటున్నట్లు తోచి సుబ్బారావుకు నిద్ర పట్టలేదు.

'యాదగిరికి గుణపాఠం నేర్పడం' అనే కార్యక్రమం నుండి పక్కకు తప్పుకోదలుచుకోలేదు. తెలంగాణావారి పేరిట ఉన్న భవనాల పేర్లు మారుద్దామని, తెలంగాణావారి షాపుల్ని బద్దలు కొడదామని తెల్లవారే బయలుదేరాడు సుబ్బారావు. కాళ్ళ తీపులు మాత్రం మిగిలాయి.

సుబ్బారావుకు ఎటూ తోచడం లేదు. యాదగిరిని ఎలా సాధించాలో తెలియడం లేదు.

దోచుకోవాలని వచ్చినవాడికి గోచితో ఉన్నవాన్ని చూస్తే కలిగే అసహనం, పీక్కుతిందామని వస్తే అస్తిపంజరాన్ని చూసినప్పుడు పులికి కలిగే కోపం, నిస్సహాయత లాంటివి సుబ్బారావులో కలిగాయి.

తమ ప్రాంతంలో తెలంగాణావారి విగ్రహాలు, జయంతులు, వర్ధంతులు లేకపోవడం తెలంగాణావారి కుట్ర అనుకున్నాడు.

కానీ అంతలోనే, తెలంగాణా వనరుల్ని తప్ప, ఆ మనుషుల్ని, మనసుల్ని స్వంతం చేసుకోలేదేమో అనే సంశయం కలగబోయింది కానీ అది అతని హృదయం గడపదగ్గిరే ఆగిపోయింది.

యాదగిరికి ఫోన్ చేశాడు. జరిగిందంతా చెప్పాడు. సమైక్యాంధ్ర ఉద్యమానికి తానేమీ చేయలేకపోవడంగురించి బాధపడ్డాడు.

కొంతసేపు నిశ్శబ్దం తరువాత యాదగిరి "ముందు మీరు తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగిన మహానుభావుల విగ్రహాలను యుద్ధప్రాతిపదికన మీ ప్రాంతాల్లో ప్రతిష్ఠించండి" అన్నాడు. జోక్ చేశాడో, సీరియస్‌గా చెప్పాడో అర్థంకాలేదు.

"అబ్బ! ఆశ, అప్పడం, వడ, దోశం కాదూ!" అన్నాడు సుబ్బారావు.

"అంత మంచితనమే ఉంటే విషయం ఇక్కడిదాకా వచ్చేదేకాదు కదా" అంటూ ఫోన్ పెట్టేశాడు యాదగిరి.

అయినా నిరుత్సాహపడలేదు సుబ్బారావు. ప్రత్యామ్నాయం కనుగొన్నాడు. ప్రస్తుతం కె.సి.ఆర్ దిష్టిబొమ్మలు తయారు చేయడంలో బిజీగా ఉంటున్నాడు.

## రచయితలకు సూచనలు!

* మీ రచనలను కాగితాలకు ఒకవైపున మాత్రమే రాయాలి.
* జిరాక్స్ కాపీలను పరిశీలనకు స్వీకరించలేం.
* మీ రచనతోపాటు పూర్తి అడ్రసు రాయాలి. పిన్‌కోడ్ నెంబరు తప్పనిసరిగా ఉండాలి.
* అనువాద రచనలకి మూల రచయిత అనుమతి పత్రం జతచేయాలి.
* మీ రచన ఇదివరకు ఎప్పుడూ, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదన్న హామీపత్రం జతపరచాలి.
* ప్రచురించని రచనల్ని తిరిగి పొందాలనుకునేవారు తగినంత పోస్టేజీ స్టాంపులు అంటించిన సెల్ఫ్ అడ్రసు కవరు విధిగా జతపరచాలి.
* రచనల ప్రచురణకు సంబంధించి ఫోన్‌లో ఎలాంటి సంప్రదింపులకు తావులేదు.
* ఆరోగ్యకరమయిన హాస్య, వ్యంగ్య రచనలకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.
* మీ రచనలు పంపించవలసిన చిరునామా:

ఆదివారం వార్త
ఎడిటర్
'వార్త' తెలుగు దినపత్రిక
లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్ - 500 080

## బీహెచ్ఈఎల్‌లో 372 ఖాళీలు

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్-హరిద్వార్) 372 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రకటన జారీ చేసింది.

మొత్తం ఖాళీలు - 372, (ఎలక్ట్రీషియన్-49, ఫిట్టర్-105, మెషినిస్ట్ - 122, టర్నర్-63, వెల్డర్-33) **అర్హత :** 60 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణత, ఐటీఐ, నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ ఉండాలి. వయసు: 27 ఏళ్లు, పేస్కేల్, రూ.4800- 7805 ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.

వెబ్‌సైట్: www.careers.bhelhwr.co.in



## ఇండియన్ నేవీ

ఇండియన్ నేవీలో టెక్నికల్ బ్రాంచ్ (ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్)లో షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సి) ఆఫీసర్స్ నియామకం కోసం దరఖాస్తు కోరుతోంది. కేరళలోని ఎజిమళలో జూలై 2010 నుంచి కోర్సు ప్రారంభమవుతుంది.

**వయసు:** 19 నుంచి 25 ఏళ్ల మధ్య (జులై 2, 1985 నుంచి జనవరి 1, 1991 మధ్య జన్మించిన) అవివాహితులు టెక్నికల్, సబ్‌మెరిన్ క్యాడర్ (ఇంజినీరింగ్ అండ్ ఎలక్ట్రికల్)కు, 21 నుంచి 25 ఏళ్ల మధ్యనున్న అవివాహితులు నావల్ ఆర్కిటెక్చర్ క్యాడర్‌కు అర్హులు.

**అర్హతలు :** ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్/మెకానికల్/ప్రొడక్షన్/ ఏరోనాటికల్/మెరైన్/ఏవియానిక్స్/టెలికమ్యూనికేషన్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.

**శారీరక ప్రమాణాలు :** పురుషులు 157 సె.మీ. మహిళలు 152, సెంమీ. కనీస ఎత్తుండాలి. దరఖాస్తులకు గడువు **తేదీ : ఫిబ్రవరి 9, 2010**

వెబ్‌సైట్: www.nausena-bharti.nic.in

## ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇండియన్ అసోసియేట్ బ్యాంక్స్ ప్రొబేషనరీ ఆఫీసర్స్-1717 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్‌అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్‌లలో ఉన్నాయి.

**అర్హతలు :** 60శాతం మార్కులతో ఇంటర్మీడియట్ లేదా డిప్లొమో, 55 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉండాలి. సిఏ లేదా ఐసి డబ్ల్యుఏ లేదా సిఎఫ్ఏ అభ్యర్థులకు డిగ్రీ కంపల్సరీ కాదు.

# జాబ్స్... జాబ్స్... జాబ్స్

**వయసు:** 21 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలి.

దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పంపాలి. ఇందుకోసం అభ్యర్థులు నిర్దేశించిన ఫీజును చెల్లించి, ఆ జర్నల్ నెంబర్‌తో పాటుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 2010 జనవరి 31, ఇతర వివరాలకు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ ఎస్‌బిఐ డాట్ కో డాట్ ఇన్ లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డాట్‌కామ్ వెబ్‌సైట్ చూడండి.

## ఐ.ఆర్.సి.టి.సిలో ఉద్యోగాలు

ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్, టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ అసిస్టెంట్ మేనేజర్ (కేటరింగ్)-17, అసిస్టెంట్ మేనేజర్ (టూరిజం)-13, అసిస్టెంట్ మేనేజర్ (ఐటీ)-4, అసిస్టెంట్ మేనేజర్ (హెచ్‌ఆర్‌డి-)9, అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్)-15, ఎగ్జిక్యూటివ్ (కేటరింగ్)-170, ఎగ్జిక్యూటివ్ (టూరిజం)-21, ఎగ్జిక్యూటివ్ (ఐటి)-14, ఎగ్జిక్యూటివ్ (హెచ్‌ఆర్‌డి)-10, ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్)-20, సీనియర్ సూపర్‌వైజర్ (టూరిజం)-10, అసిస్టెంట్ సూపర్‌వైజర్(ఐటి)-40, అసిస్టెంట్ సూపర్ వైజర్ (హెచ్‌ఆర్‌డి)-22, అసిస్టెంట్ సూపర్‌వైజర్ (ఫైనాన్స్)-30 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**అర్హతలు :** డిగ్రీ/డిప్లొమో ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ డిగ్రీ ఇన్ టూరిజం మేనేజ్‌మెంట్/ బిఇ/బిటెక్/ ఎంసిఏ/ఎంబిఏ/ ఇన్ హెచ్‌ఆర్/ఎంహెచ్‌ఆర్‌డి/ మాస్టర్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్/సిఏ/ ఐసిడబ్ల్యుఏ/ఎంబిఏ (ఫైనాన్స్)/బికాం/డిగ్రీ ఉండాలి.

**వయసు:** అసిస్టెంట్ మేనేజర్‌కు 35 సంవత్సరాలు, ఎగ్జిక్యూటివ్‌కు 30 సంవత్సరాలు, అసిస్టెంట్ సూపర్‌వైజర్‌కు 28 సంవత్సరాలుండాలి. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపాలి.

## హెచ్ఏఎల్‌లో మేనేజర్, టెక్నికల్ పోస్టులు

హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఈ దిగువ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతోంది.

మేనేజర్: గ్రూప్-4, టూలింగ్ , విద్యార్హత : బిఈ మెకానికల్, ఎమ్‌టెక్ టూల్ డిజైన్‌తో 4 ఏళ్ళ అనుభవం ఉండాలి.

